


ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా

## గ్యాస్ సిలిండర్ల పంపిణీ..

మిగతా 12లో...

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
మంగళవారం 23-12-2025
పేజీలు : 15




# సర్పంచ్‌లతో సమస్యలు తీరేనా..?

- సమస్యలతో స్వాగతం పలుకుతున్న పల్లెలు
- అధికారుల పాలనతో పల్లెలు ఆగం
- తూ తూ మంత్రంగా పని చేసిన ప్రత్యేక అధికారులు
- నూతన సర్పంచ్ లకు సమస్యలతో స్వాగతం పలుకుతున్న పల్లెలు

రామడుగు,డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):

పల్లెల్లో సర్పంచులు లేక పాలన అస్తవ్యస్తంగా మారింది.ఏ వాడకు వెళ్లిన సమస్యలు కుప్పలు తిప్పలుగా నిలిచిపోయాయి. ప్రభుత్వం సర్పంచ్ల పదవీకాలం ముగిసిన అనంతరం పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలనకు శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అధికారులు తూతూ మంత్రంగా గ్రామపంచాయతీలకు రావడంతో పల్లెల్లో త్రాగునీటి సమస్య, వీధిలైట్లు నిర్వహణ,నర్సరీల పెంపకం,డ్రైనేజీ వ్యవస్థ ఇక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా తయారయింది.రామడుగు మండలంలోని 23 గ్రామపంచాయతీలు తమ తమ సమస్యలతో కొత్త పాలక వర్గానికి స్వాగతిస్తున్నాయి.ప్రజాస్వామ్య పండుగలా జరిగిన ఎన్నికల అనంతరం పల్లెల్లో ఆశలు,ఆకాంక్షలు పెరిగినా మౌలిక వసతుల లోపాలు మాత్రం కొత్త సర్పంచుల ముందు సవాళ్లుగా నిలుస్తున్నాయి.గ్రామాల్లో ప్రధానంగా త్రాగునీటి కొరత,సీసీ రోడ్ల దుస్థితి,డ్రైనేజీ సమస్యలు,వీధిదీపాల నిర్వహణ లోపాలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.కొన్ని గ్రామాల్లో వేసవిని దృష్టిలో పెట్టుకుని నీటి సరఫరా అత్యవసరంగా మారింది.బోర్లు ఎండిపోవడం, మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీలు వంటి సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయి.పారిశుధ్య పరిస్థితులు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి భవనాల మరమ్మత్తులు, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉంది.

మిగతా 4లో...



గ్రామీణ పేదలకు ఉపాధిని దూరం చేసే

## బిజెపి కుట్రలను తిప్పికొట్టండి

- ఏఐఎఫ్ బి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి
- ఆర్.వి.ప్రసాద్, ఏ ఐ ఎఫ్ బి, జాతీయ కమిటీ సభ్యులు



కరీంనగర్ టౌన్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):

గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఎంతోమంది పేదలకు ఉపాధి కల్పిస్తూ పేదరికం దూరం చేస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి గాంధీ పేరు తొలగించడం అంటే గ్రామీణ పేదలకు ఉపాధిని దూరం చేయడమే అని కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్యారడైజ్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన ధర్నా ఉద్దేశించి

మిగతా 12లో...

జాతీయ మెగా లోక్ అదాలత్‌లో

## 4,411 కేసుల పరిష్కారం

- సైబర్ నేరాల బాధితులకు రూ.53.24 లక్షల రిఫండ్
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా



మిగతా 12లో...

# చర్లపల్లి (ఆర్) గ్రామ అభివృద్ధికి తోడ్పడతా: ఎట్టపు కనకయ్య



**గంగాధర డిసెంబర్ 22:(ప్రజా జ్యోతి):** గంగాధర మండలం చర్లపల్లి (ఆర్) గ్రామ పంచాయతీ లో సోమవారం ఏర్పాటు చేసిన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవంలో సర్పంచ్గా ఎట్టపు కనకయ్య, ఉప సర్పంచ్ గా నేరెళ్ళ ఐలయ్య, వార్డ్ సభ్యుడు గుడిసె తిరుపతిరాజ్, మరియు ఇతర వార్డ్ సభ్యులచే అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎట్టపు కనకయ్య మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని, గ్రామానికి తారు రోడ్డు వేయిస్తానని, వీధి దీపాల లోటు లేకుండా చూస్తానని, త్రాగు నీరు,పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతనని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ మరియు మండల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారం మండలంలో నూతన గ్రామపంచాయతీ పాలన మొదలు

**15 పంచాయతీల్లో ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకారం**

**సర్పంచులు, ఉపసర్పంచుల కొలువు అభివృద్ధే అజెండా గా ప్రమాణ స్వీకారం**



**ముత్తారం డిసెంబర్, 22 (ప్రజా జ్యోతి):** మండలంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన 15 గ్రామ పంచాయతీల సర్పంచులు, 15 మంది ఉపసర్పంచులు, అన్ని గ్రామాల వార్డు మెంబర్లను సోమవారం మండల డెవలప్మెంట్ అధికారి అధికారికంగా ప్రమాణ స్వీకారం కార్యక్రమం చేయించారు, ముత్తారం మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామాలలో నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు, ముత్తారం మండల కేంద్రంలో సుధాటి రవీందర్ రావు, అడవి శ్రీరాంపూర్లో బొంతల అన్నపూర్ణ-ఉపేందర్, ఓడెడులో పొత్తిపెద్ది కవిత-కిషన్ రెడ్డి, దర్యాపూర్లో రాపెల్లి రాజయ్య, కేశనపల్లిలో పెగడ తిరుమల-కుమార్, పారుపల్లిలో చొప్పరి సంపత్, మచ్చుపేటలో చిలివేరి జ్యోతి-లక్ష్మణ్, లక్కారంలో అత్తె చేంద్రమౌళి, హరిపురంలో మెంగాని సమత-తిరుపతి, పోతారంలో ఊట్ల చరణ్, మైదంబండలో బియ్యని శివ కుమార్, ఖమ్మంపల్లిలో నక్క రాజేశ్వరి, జిల్లెలపల్లిలో గడ్డం రాజేశం, ఇప్పలపల్లిలో తాని ప్రభాకర్, సీతంపేటలో ఇండ్ల కృష్ణవేణి-సదీ సర్పంచులు, ఉపసర్పంచులుగా బాధ్యతలు స్వీకరించారు, ప్రమాణ స్వీకారం అనంతరం నూతన పాలకవర్గాలు తొలి సమావేశాలు నిర్వహించి గ్రామాభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, పన్నుల వసూలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించారు, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని నూతన ప్రజాప్రతినిధులు తెలిపారు, అధికారులు మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేసి ముత్తారం మండలాన్ని ఆదర్శంగా నిలపాలని సూచించారు, కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో శాంతియుతంగా ముగిసింది.

# కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ



**జమ్మికుంట, డిసెంబర్22 ( ప్రజాజ్యోతి ):** జాతీయ వంధ్యత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం టీం బి ఆధ్వర్యంలో ఈరోజు జమ్మికుంట పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం లోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు..ఈ శిబిరాన్ని డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సందర్శించారు.. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ... కంటి చూపు సమస్య రాకుండా ఉండాలంటే ఆకుకూరలు,గుడ్లు,చిలగడ దుంపలు,క్యారెట్లు,విటమిన్ సి నిమ్మ,బాదం, పొద్దుతిరుగుడు విత్తనాలు, చిక్కుళ్ళు మనం తినే ఆహారంలో భాగంగా చేర్చుకోవాలని తద్వారా కంటిచూపు మెరుగుపడుతుందని ఎవరికైనా కంటిచూపు సమస్య వస్తే ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా వెంటనే కంటి పరీక్షలు చేసుకోని కంటిని సంరక్షించుకోవాలని విద్యార్థులకు సూచించారు..ఈ శిబిరంలో దృష్టిలోపం గల 20 మంది విద్యార్థులకు కంటి అద్దాల కొరకు ఆర్డరు పెట్టినట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారి డాక్టర్ మొగిలి, ఆప్తమాలిక్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ ,ప్రిన్సిపాల్ సుప్రియ, ఫార్మసిస్ట్ పుష్పాంజలి, ఏఎన్ఎంలు ప్రమీల, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్నపల్లి గ్రామంలో నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

**అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందడుగు**



**జమ్మికుంట, డిసెంబర్22 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం మల్లన్నపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం ఘనంగా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.. సర్పంచ్ పసునూటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ కణుకుల తిరుపతి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ భవిష్యత్తును మరింత బలోపేతం చేసే దిశగా ఐక్యతతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని గౌరవిస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు హామీఇచ్చారు.ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ, వీధిదీపాలు, విద్యుత్ సమస్యలు, పాఠశాలల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈద కుమార్, కళాలి వనక్క, పసునూటి దేవేంద్ర, తోటరాజు, ముప్పిడి కనక లక్ష్మి, ఏనుగు శ్రావణి, చల్ల మోహన్ రెడ్డి, కో - ఆప్షన్ సభ్యులు వేముల రాజిరెడ్డి, ఆకుల రాయమల్లు, తూముల పద్మలు పాల్గొన్నారు..

# గ్రామ అభివృద్ధికి అండగా ఉంటా

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**చొప్పదండి, డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి):** మండలంలోని కొలిమికుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన చొక్కళ్ల తిరుపతి, ఉపసర్పంచ్ పంజాల లక్ష్మణ్ గౌడ్, పాలకవర్గ సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో సోమవారం భారాస నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారి సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి అర్హులకు అందించాలని అభివృద్ధి విషయంలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన కన్నాల గ్రామ పంచాయతీ పాలకవర్గం

**సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన గుడిసె గట్టయ్య**



**మంథని, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):** మంథని మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం బాధ్యతలు సోమవారం చేపట్టారు. సర్పంచ్ గా గుడిసె గట్టయ్య యాదవ్, ఉపసర్పంచ్ గాదే దివ్య తో పాటు ఎన్నికైన వార్డ్ సభ్యులు బాధ్యతలు చేపట్టారు. అనంతరం సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కు చెల్లించుకున్నారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, నూతన పాలకవర్గం, గ్రామస్తుల సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతామన్నారు.

# గున్నూరు సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన చెరుకుతోట సురేష్

**మంథని, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):** మంథని మండలంలోని గుమ్నూరు సర్పంచ్ గా ఎన్నికైన చెరుకుతోట సురేష్ పటేల్ సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిచిన సురేష్ పటేల్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతన సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన సురేష్ మంత్రి శ్రీధర్ బాబు, గ్రామస్తుల సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.



## సింగరేణి ఆర్జీవన్ ఉత్తమ కార్మికులు వీరే

**గోదావరిఖని,డిసెంబర్22(ప్రజాజ్యోతి):**సింగరేణిఆర్జీవన్‌యాజమాన్యం ఉత్తమ కార్మికులను ప్రకటించింది.సింగరేణి ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉత్తమప్రతిభ కనబరిచిన కార్మికులను ఎంపిక చేసి చేసింది.మూలసాల రంజాన్ మియా (సపోర్ట్ మెన్ జిడికే 2ఇంక్లైన్),తిప్పర్తి నాగేశ్వరరావు చారి (డిప్యూటీ సూపర్డెంట్ పర్సనల్ డిపార్ట్మెంట్),మిరియాల అశోక్ రావు ఎస్ ఈ (ఈ అండ్ ఎం,టి టి సి),దొంతా వెంకటేశ్వర్లు (అడిషనల్ మేనేజర్,జీడికే 2ఇంక్లైన్) నలుగురు ఉద్యోగులను మంగళవారం ఆర్జీ1 జియం కార్యాలయంలో జరుగనున్న ఆవిర్భావ వేడుకలలో ఆర్జీవన్ జిఎం డి.లలిత్ చేతుల మీదుగా సన్మానం చేయనున్నట్లు ఆర్జీవన్ అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.




## ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ లో వ్యాసరచన క్విజ్ పోటీలు



**చొప్పదండి డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం ఆర్నకొండ జెడ్ పి హెచ్ ఎస్ లో సోమవారం గణిత దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ తదితర పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీక్షితుల శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన గణితానికి చేసిన సేవలను, ఘనతను కొనియాడారు. గణితం పై విద్యార్థులకు ఉన్న భయాలపై పాఠశాల ఉపాధ్యాయులు కానిగంటి రాజమౌళి, లక్ష్మణ్ కుమార్ మాట్లాడారు. గెలుపొందిన విద్యార్థులకు ( జస్వంత్, రవీంద్ర, శ్రీ హర్షిత కుమార్, శృభినిహస్, మేఘన) హెచ్ఎం బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకాంత్, ఉమాదేవి, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు
## పల్లెలకు సేవ చేయడం సర్పంచ్లు అదృష్టం

**చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**గంగాధర డిసెంబర్ 22:(ప్రజా జ్యోతి):**
గంగాధర మండలం కాసారం, సర్వారెడ్డి పల్లె గ్రామాల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు వేముల జ్యోతి-దామోదర్, కారబూజ తిరుపతి గౌడ్ ల, పంచాయతీ పాలవర్గ ప్రమాణ స్వీకరానికి సోమవారం హాజరై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అయన మాట్లాడుతూపల్లెలే దేశానికి పట్టుకొమ్మలు, అటువంటి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం పని చేసే అవకాశం రావడం సర్పంచుల అదృష్టం అని ఆయన కొనియాడారు.గ్రామాల అభ్రివృద్ధికి కృషి చేయాలని నూతన సర్పంచ్ లకు సూచించారు. ఆయన వెంట బిఆర్ఎస్ గంగాధర మండల అధ్యక్షుడు మెచినేని నవీన్ రావు ఉన్నారు.

# రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం విధేయతతో పనిచేస్తా

**-మధుర నగర్ సర్పంచ్ వేముల భాస్కర్ - ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు**



**గంగాధర డిసెంబర్ 22:(ప్రజా జ్యోతి):**
ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో గంగాధర మండలం మధుర నగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్గా ఎన్నికైన వేముల భాస్కర్, ఉప సర్పంచ్ తూము రాజుకుమార్ వార్డ్ సభ్యులు తో సోమవారం స్పెషల్ ఆఫీసర్ డి. రాము ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేముల భాస్కర్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమనికి ప్రజలు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

# మహనీయుల జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

**- డా. మార్షల్ దుర్గం నగేష్**



**ఎన్టీపీసీ, ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 22:**
మహాత్మా జ్యోతిరావు పులే, రాజర్షి షాహూ మహారాజ్, డా. బి.ఆర్. అంబేద్కర్ల భావజాలాన్ని ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఫులే-షాహూ-అంబేద్కర్ గాపక్ మహోత్సవాన్ని (మహనీయుల జాతర) విజయవంతం చేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ పిలుపునిచ్చారు.డిసెంబర్ 24, 25 తేదీల్లో మహారాష్ట్ర గడ్చిరోలీ జిల్లా సిరొంచాలో జరగనున్న ఈ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సోమవారం పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలోని సమతా గ్రంథాలయంలో బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా, బోధిసత్వ సమాజ్, మిలింద ట్రస్ట్, నేతకాని మహర్ సంఘం నాయకులతో కలిసి మహోత్సవ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.అనంతరం డా. మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూఫులే-షాహూ-అంబేద్కర్లు ప్రతిపాదించిన సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం వంటి విలువలు నేటి సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని తెలిపారు. వారి ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న ఈ మహోత్సవం సామాజిక చైతన్యాన్ని పెంపొందించే వేదికగా నిలుస్తుందన్నారు.తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల నుంచి ప్రజలు ఈ మహనీయుల జాతరకు తరలిరానున్నారని, ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతలో సామాజిక స్పృహ, సమానత్వ భావన మరింత బలపడుతుందని పేర్కొన్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు ప్రమీల నగేష్, బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా నాయకులు కోలా శ్యామ్, బోధిసత్వ సమాజ్ అధ్యక్షులు హైదర్ వలి, మిలింద ట్రస్ట్ అధ్యక్షులు దుర్గం వెంకటి, సభ్యులు కావేరి శంకర్, ముడిమడుగుల నారాయణ, నేతకాని మహర్ సంఘం నాయకులు జాడి రాజేశం, సమతా సైనిక దళ్ సభ్యులు దుర్గం వెంకట నరసయ్య, నిఖిల్ సాయి, హరక్షిత తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకల్వల సింగిల్ విండో సహకార సంఘం అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్‌గా

**ఎండి ముప్పాసిరుద్దీన్ బాధ్యతల స్వీకరణ**



**సుల్తానాబాద్, డిసెంబర్ 22: (ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల సింగిల్ విండో కార్యాలయంలో సోమవారం సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎండి ముప్పాసిరుద్దీన్ నూతన అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సంఘం సీఈవో రమేష్ ముప్పాసిరుద్దీన్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరంఆయనకుశభాకాంక్షలుతెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ముప్పాసిరుద్దీన్ మాట్లాడుతూ సహకార సంఘం కార్యకలాపాలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తూ, సభ్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. సంఘ సభ్యులతో అనుసంధానాన్ని పెంచుతూ రైతులకు అవసరమైన సేవలను వేగవంతంగా అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యాలయ సిబ్బంది తో పాట పలువురు పాల్గొన్నారు

# మైనారిటీ పాఠశాలలో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, డిసెంబర్ 22 ( ప్రజాజ్యోతి ):**
శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ మైనారిటీ బాలికల పాఠశాలలో టీజీఎంఆర్ఎస్ ఘనంగా గణితశాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థిని సమీరా తండ్రి పేరు సుభాన్. అను విద్యార్థిని గణితశాస్త్ర టాలెంట్ టెస్ట్ లో మండలం రెండవ ర్యాంకు సాధించిందని, జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎన్నికైనందుకు ఉపాధ్యాయురాల్లు సమీరాను అభినందించారు. పిజిటి గణితశాస్త్ర ఉపాధ్యాయురాలు ఎన్ లావణ్య మాట్లాడుతూ... ప్రతి ఏటా డిసెంబర్ 22న శ్రీనివాస రామానుజన్ జయంతి రోజు పురస్కరించుకొని గణిత శాస్త్ర దినోత్సవంగా ప్రతి స్కూల్లో జరుపుకుంటారని అన్నారు. సోమవారం జమ్మికుంట మైనారిటీ గర్ల్స్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఒక పండుగలా వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశ్విని, పిజిటి గణిత శాస్త్ర బోధకులు ఎన్ లావణ్య, టీజీటీ గణిత శాస్త్ర బోధకులు, మమత, హేమలత, చిత్ర లేఖన బోధకులు స్వప్న, లతోపాటు స్కూల్ కోఆర్డినేటర్ శ్రీవాణి, కాలేజీ కోఆర్డినేటర్ స్వాతి పాల్గొన్నారు.

# సర్పంచులతో సమస్యలు తీరేనా

**- సమస్యలతో స్వాగతం పలుకుతున్న పల్లెలు - అధికారుల పాలనతో పల్లెలు ఆగం**

**- తూ తూ మంత్రంగా పని చేసిన ప్రత్యేక అధికారులు**

**- నూతన సర్పంచ్ లకు సమస్యలతో స్వాగతం పలుకుతున్న పల్లెలు**

**రామడుగు,డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** పల్లెల్లో సర్పంచులు లేక పాలన అస్తవ్యస్తంగా మారింది.ఏ వాడకు వెళ్లిన సమస్యలు కుప్పలు తిప్పలుగా నిలిచిపోయాయి. ప్రభుత్వం సర్పంచ్ల పదవీకాలం ముగిసిన అనంతరం పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలనకు శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అధికారులు తూతూ మంత్రంగా గ్రామపంచాయతీలకు రావడంతో పల్లెల్లో త్రాగునీటి సమస్య, వీధిలైట్లు నిర్వహణ,నర్సరీల పెంపకం,డ్రైనేజీ వ్యవస్థ ఇక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా తయారయింది.రామడుగు మండలంలోని 23 గ్రామపంచాయతీలు తమ తమ సమస్యలతో కొత్త పాలక వర్గానికి స్వాగతిస్తున్నాయి.ప్రజాస్వామ్య పండుగలా జరిగిన ఎన్నికల అనంతరం పల్లెల్లో ఆశలు,ఆకాంక్షలు పెరిగినా మౌలిక వసతుల లోపాలు మాత్రం కొత్త సర్పంచుల ముందు సవాళ్లుగా నిలుస్తున్నాయి.గ్రామాల్లో ప్రధానంగా త్రాగునీటి కొరత,సీసీ రోడ్ల దుస్థితి,డ్రైనేజీ సమస్యలు,వీధిదీపాల నిర్వహణ లోపాలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.కొన్ని గ్రామాల్లో వేసవిని దృష్టిలో పెట్టుకుని నీటి సరఫరా అత్యవసరంగా మారింది.బోర్లు ఎండిపోవడం, మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీలు వంటి సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయి.పారిశుధ్య పరిస్థితులు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి భవనాల మరమ్మత్తులు, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉంది.వ్యవసాయ గ్రామాలైన ఈ మండలంలో సాగునీటి కాలువల శుభ్రత, రైతు భరోసా వంటి పథకాల అమలులో వేగం, ఉపాధి హామీ పనుల కేటాయింపులు కూడా కీలక అంశాలుగా మారాయి. యువత ఉపాధి అవకాశాలు, గ్రామీణ క్రీడా మైదానాలు, సీసీ కెమెరాలతో భద్రత వంటి అంశాలపై కూడా కొత్త సర్పంచుల నుంచి ప్రజలు స్పష్టమైన కార్యాచరణ కోరుతున్నారు.ఈ నేపథ్యంలో ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచులు ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని,పారదర్శక పాలనతో అభివృద్ధి బాట పట్టించాలని గ్రామస్తులు ఆశిస్తున్నారు. "ప్రమాణ స్వీకారం కేవలం అధికారిక కార్యక్రమం కాకుండా గ్రామాల అభివృద్ధికి తొలి అడుగుగా మారాలి" అని పలువురు అభిప్రాయపడుతున్నారు.సమస్యలతో స్వాగతం పలుకుతున్న ఈ పల్లెల్లో,నూతన సర్పంచుల నిర్ణయాలు రానున్న రోజుల్లో గ్రామాల ముఖచిత్రాన్ని మార్చనున్నాయా లేక ఆశలు ఆశలుగానే మిగిలిపోతాయా అన్నది కాలమే చెప్పాలి.

## మంథని ప్రభుత్వ బాలికల జెడ్ పిహెచ్ఎస్ లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**మంథని, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):** మంథని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలందరికీ గణిత బోధనోపకరణాల మేళా, గణిత క్విజ్, గణిత జ్ఞాపకశక్తి పరీక్ష పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, ఉపాధ్యాయులు జి. భరత్ రెడ్డి, బి. విజయ్ కుమార్, డి. కుమార్, సురేష్, శ్రీనివాస్, బి. మధుసూదన్, ఎం. రమేష్, పోచయ్య, కేశవులు, రవీందర్, ఉమామహేశ్వర్, శేషాద్రి,




పరంజ్యోతి పాల్గొన్నారు.

## తనుగుల నూతన పాలక వర్గాన్ని సన్మానించిన జక్కే వీరస్వామిగౌడ్

**జమ్మికుంట, డిసెంబర్22 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామ పంచాయితీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా పాలక వర్గాన్ని బీసీ జెఏసి రాష్ట కన్వీనర్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక జక్కే వీరస్వామిగౌడ్ ఘనంగా సన్మానించారు. స్వగ్రామంలో నూతన సర్పంచ్ గా ఎన్నికైన జక్కే కిరణ్ గౌడ్ ఉప సర్పంచ్ అంబాల సరిత - రజినీకాంత్ వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భముగా వీరస్వామిగౌడ్ మాట్లాడుతూ.. గెలుపు ఓటములు, సహజమని గ్రామ ప్రజల తీర్పును అందరు గౌరవించాలని అలాగే గ్రామ అభివృద్ధి విషయంలో బేషాజాలకు పోకుండా పార్టీలకు అతీతంగా అందరు కలిసి కట్టుగా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని నూతన పాలక వర్గానికి సూచించారు.. రాజకీయాలు కలుషితం ఐపోయాయని యువత గమనించాలని ఓటు అనేది



ప్రజాస్వామ్యంలో వ్యక్తి గత స్వేచ్ఛ అని మంచి నాయకులను ప్రజాప్రతి నిధులుగా ఎన్నుకుంటే గ్రామం అభివృద్ధి చెందుతుందని నోటుకు ఓటు అమ్ముకోకుండా ప్రజలు ఆలోచించి ఓటు వేసిన రోజు మంచి నాయకులు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికవుతారని వీరస్వామిగౌడ్ అన్నారు..

## సర్వరాజ్ పల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన నత్తి రాజ్ కుమార్

**కోరుట్ల రూరల్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి ప్రతినిధి:** కోరుట్ల మండలంలోని సర్వరాజ్ పల్లి గ్రామ సర్పంచ్ గా నత్తి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గా బండారి భూమేష్, వార్డ్ మెంబర్లు కొక్కు గంగారెడ్డి, నాగేల్లి అశోక్, తొగరి అజయ్, బీనవేని మంజుల, ఏగుర్ల ఉమ,



ఏగుర్ల దివ్య, జిల్లా మల్లవ్వ ప్రమాణ స్వీకారం చేశారు. తదనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసికృతజ్ఞతలుతెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్ మండలంలో కొలువుదీరిన కొత్త వార్డు సభ్యులు సర్పంచ్ లు

**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలో కొత్తగా ఎంపికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు సోమవారం రోజున ఘనంగా బాధ్యతలు స్వీకరించారు మండల కేంద్రమైన శ్రీరాంపూర్ లో బంగారు రమేష్ తో పాటు 23 గ్రామపంచాయతీ లలో బాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మహమ్మద్ హరిప్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి గ్రామ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.




## ప్రథమ పౌరులుగా గ్రామాభివృద్ధిలో సర్పంచ్లు ముందుండాలి

**ప్రజలతో మమేకమై పని చేయాలి**


**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**




**గంగాధర డిసెంబర్ 22:(ప్రజా జ్యోతి):** గంగాధర మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. గ్రామ ప్రథమ పౌరులుగా ప్రజలతో మమేకమై గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న, ఉప సర్పంచ్ గాలిపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులను సాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించి సర్పంచులకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో సమస్యలను సర్పంచులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.

## పాతర్లపల్లి నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

**జమ్మికుంట, డిసెంబర్22 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం పాతర్లపల్లి లో నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం నిర్వహించారు. నూతన సర్పంచ్ గా బైరెడ్డి వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ చల్లూరి కుమార్ వార్డ్ మెంబెర్స్ నూతన గ్రామ పంచాయతీ లోకి బాధ్యతలు స్వీకరించారు. సర్పంచ్ బైరెడ్డి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి హాజరై సర్పంచ్ రమణ రెడ్డి కి శాలువతో ఘనంగా సత్కరించారు.. జిల్లా అధ్యక్షుడు కృష్ణ రెడ్డి మాట్లాడుతూ... పాతర్లపల్లి గ్రామానికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎంపీ నిధులనుంచి, కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి గ్రామ అభివృద్ధి కి తోడ్పాటు ను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి కాంశెట్టి శ్రీకాంత్, ఆకుల రాజేందర్, అబ్బిడి తిరుపతి రెడ్డి, బైరెడ్డి అమ్మిరెడ్డి, కోడం నవీన్, రోహిణి, శ్రవణ్, మొగిలి,రేణుక, అఖిల, ఈశ్వరమ్మ,సురేందర్ రెడ్డి, బీమ్ రెడ్డి, సమ్మిరెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..



## పెద్దంపల్లి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**జమ్మికుంట,డిసెంబర్ 22, (ప్రజాజ్యోతి):**
జమ్మికుంట మండలం పెద్దపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులు సోమవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ డి శివకుమార్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎగిత పద్మ, ఉపసర్పంచ్ దొడ్డే నాగరాజు మాట్లాడుతూ.. వార్డు సభ్యుల సహకారంతో గ్రామ అభివృద్ధి ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు, గ్రామ ప్రజలందరూ మాపై నమ్మకంతో గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు వారికి అన్నివేళలా అందుబాటులో ఉండి ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటూ గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని అన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశు ద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం పాఠశాలలో ఆరోగ్య సేవలో మెరుగుదల కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకార అనంతరం గ్రామ పెద్దలు నాయకులు నూతన ప్రజా ప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డి శివకుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, ఉపసర్పంచ్ దొడ్డే నాగరాజు, వార్డు సభ్యులు, గ్రామ అభివృద్ధి అధికారులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంథని గాంధీ-చౌక్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**మంథని, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు మంథని నియోజకవర్గ కేంద్రంలో అంబరాన్ని అంటే విధంగా సాగాయి. మంథని ప్రధాన కూడలి గాంధీ చౌక్ లో పండుగ వాతావరణం నెలకొంది. కేక్ కటింగ్ తో పాటు చిన్నారుల నృత్యాలు, క్రైస్తవ గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమానికి వాక్యం ఉపదేశకులుగా విచ్చేసిన కొండ్ర హానోక్ క్రీస్తు జన్మ విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా వ్యవసాయ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న , విద్యుత్ సలహా మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, మైనారిటీ వెల్ఫేర్ సీనియర్ అసిస్టెంట్ అప్ప అభరర్, మంథని తహసిల్దార్ మహమ్మద్ అరిఫోద్దీన్, ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, మంథని ఆర్ఐ అనిల్ రెడ్డి, పిఎసిఎస్ ఎక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, హాజరై క్రిస్మస్ ఆశీస్సులు అందరి పై ఉండాలని, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిసిఓసి కమిటీ ప్రెసిడెంట్ ఐతు ఎలీషా, ఎంసీపీఎఫ్ కమిటీ ప్రెసిడెంట్ ఐతు డేవిడ్, వైస్ ప్రెసిడెంట్ జయరాజు, జనరల్ సెక్రెటరీ కన్నూరి అశోక్, కోశాధికారి ఆర మల్ల దైవకృపాకర్, జోషి కమిటీ సభ్యులు సుదర్శన్, కాసిపేట జోసఫ్, మంథని నవీన్, పాస్టర్లు, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అట్టహాసంగా వన్నారం గ్రామపంచాయతి పాలకవర్గ ప్రమాణ స్వీకారం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలాడి రామారావు

**మానకొండూర్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):**
ఇటీవలే గెలుపొందిన మానకొండూర్ మండల పరిధిలోని వన్నారం, షెంశాబాద్ గ్రామ పంచాయతి పాలకవర్గాల ప్రమాణ స్వీకారం సోమవారం అట్టహాసంగా ఆయా గ్రామాల ప్రజలమధ్య అధికారులు నిర్వహించగా సీనియర్ సిటిజన్ ప్రజాసంఘాల నాయకుడు పోలాడి రామారావు హాజరై నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలకు శుభాకాంక్షలు తెలిపారు వన్నారం, శెంశాబాద్ గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో పోలాడి రామారావు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికైన గ్రామాల సర్పంచ్ లు పార్టీల కతీతంగా, వర్గాల కతీతంగా అందరినీ సమన్వయం చేసుకొని గ్రామాల అభివృద్ధికి పాటుపడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసి మన్ననలు పొందాలని సూచించారు. అధికారులు,ప్రజా ప్రతినిధుల సహకారం తో పనిచేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల్లో గొడవలకు తావు లేకుండా గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండేలా చూసుకోవాలని కోరారు.గ్రామ పంచాయతి సర్పంచ్ పదవి ప్రోటోకాల్ ప్రకారం అత్యున్నత పదవి అని రామారావు అన్నారు. ఇదే ప్రాంతానికి చెందిన నేను ఈ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, తన సంపూర్ణ సహకారం అందిస్తానని ఆయా గ్రామస్థుల హర్షధ్వానాల మధ్య పోలాడి రామారావు తెలిపారు . నూతనంగా ఎన్నికైన వన్నారం గ్రామ పంచాయతి సర్పంచ్



తాళ్ళపల్లి సంపత్, ఉప సర్పంచ్ భాకారపు రాములు,శెంశాబాద్ సర్పంచ్ మేరుగు కళావతి సంపత్, ఉప సర్పంచ్ డొల్ల సతీశ్ లను శాలువాలు కప్పి రామారావు సన్మానించి శుభాకాంక్షలు తెలుపగా తిరిగి వాళ్ళు సైతం పోలాడి రామారావును శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ముందుగా ఈ రెండు గ్రామాల స్పెషల్ ఆఫీసర్, మండల పరిషత్ ఏఈ వెంకన్న నూతనంగా ఎన్నికైన పాలక మండళ్ల సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డుసభ్యులను ప్రమాణ పత్రం తో ప్రతిజ్ఞ చేయించి ప్రమాణ స్వీకారం చేయించారు. వన్నారం, శెంశాబాద్ గ్రామాల పంచాయతి సెక్రటరీలు ప్రసూన, కవిత ఆయా గ్రామాల ప్రజలు పంచాయతి ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.


## నూతన సర్పంచుల ప్రమాణస్వీకారం

**కొలువుదిరిన గ్రామ పాలన - అభివృద్ధే ధ్యేయంగా నూతన పాలక వర్గం**

**బుగ్గారం మండలంలో ప్రజాస్వామ్య పండుగ వాతావరణం**



**బుగ్గారం డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):**
ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొందిన నూతన సర్పంచులు సోమవారం ఘనంగా ప్రమాణస్వీకారం చేసి గ్రామ పాలన బాధ్యతలు స్వీకరించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన,తెలంగాణ గీతాలాపన, జాతీయ గీతం ఆలపించిన మన నూతన పాలక వర్గం, గ్రామస్థులు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు అధికారికంగా బాధ్యతలు చేపట్టడంతో గ్రామాల్లో నూతన పాలక వర్గం కొలువుదిరింది.
ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో బుగ్గారం సర్పంచ్ గా నక్క రాజవ్వ, గోపులాపూర్- బీర్పూర్ తిరుపతి, మద్దునూర్ -గాలిపెల్లి భారతి, సిరికొండ -పంచిత ధర్మరాజు, వెల్గొండ -నీలం నందిని, యస్వంతరావుపేట - ఉరిమెట్ల లక్ష్మి, శేఖల్ల-పర్శ రమేష్, గంగాపూర్- రాయిల్ల శ్రీనివాస్, చిన్నపూర్- గట్టు శారదా, సందయ్యపల్లి - గాదె వ ం ే ప ా ష్ ల ం



ప్రమాణస్వీకారం చేసి అధికారికంగా పాలన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సర్పంచులు ప్రజల సమక్షంలో ప్రమాణం చేసి గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.నూతన సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారం, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పారిశుధ్య కార్యక్రమాల పటిష్ట అమలు, వీధిదీపాల నిర్వహణ, పచ్చదనం పెంపు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పారదర్శకంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని నూతన పాలక వర్గం పేర్కొంది. రైతుల సమస్యలు, మహిళా సంఘాల బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. అవినీతి రహిత పాలనతో గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వెల్లడించారు.ప్రమాణస్వీకారంతో బుగ్గారం మండలంలోని గ్రామాల్లో నూతన పాలనకు శ్రీకారం చుట్టినట్లు ప్రజలు అభిప్రాయపడ్డారు. ప్రజల మద్దతు, సహకారంతో గ్రామాలు అభివృద్ధి బాటలో ముందుకు సాగుతాయనే విశ్వాసం ఈ కార్యక్రమం ద్వారా స్పష్టంగా కనిపించింది.







## అల్లాడి రామేషం ప్రధమ వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం వస్త్రదానం

**కోరుట్ల, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):**
కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖులు దివంగత అల్లాడి రామేషం తొలి సంవత్సరీకం (ప్రధమ వర్ధంతి) సందర్భంగా సోమవారం పట్టణంలో అన్నదానం మరియు వస్త్రదానం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రామేషం స్మృత్యర్థం వారి కుమారులు అల్లాడి ప్రవీణ్, అల్లాడి మహేష్ మరియు కుటుంబ సభ్యులు ఈ సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా సుమారు 260 మంది పేదలకు ఉచితంగా భోజన సౌకర్యం కల్పించడంతో పాటు, నిరుపేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. తమ తండ్రి అల్లాడి రామేషం జీవితాంతం సేవాభావంతో ఉండేవారని, ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావమే తమకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా, అన్నదానం వంటి సేవా కార్యక్రమాల ద్వారా తోటివారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాడి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు స్థానికులు పాల్గొన్నారు.



## కోరుట్ల నియోజకవర్గం టి.ఆర్.పి. ప్రజాప్రతినిధులకు అకుల హన్మండ్లు శుభాకాంక్షలు

**మెట్ పల్లి, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి:**
కోరుట్ల నియోజకవర్గ పరిధిలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి.ఆర్.పి.) బీసీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు టి.ఆర్.పి. రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి అకుల హన్మండ్లు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శుభాకాంక్షల తో ఆయన మాట్లాడుతూ, గౌరవ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్ఫూర్తితో గ్రామస్థాయిలో జనరల్ స్థానాల్లో కూడా ఓసీలు పోటీ చేయడానికి భయపడే స్థాయికి బీసీ ఉద్యమాన్ని తీసుకువచ్చిన ఘనత టి.ఆర్.పి. పార్టీకే దక్కుతుందని అన్నారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్రవ్యాప్తంగా బీసీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లందరికీ పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో గెలుప-ఓటములు సహజమని, గెలిచిన వారు పొంగిపోకుండా, ఓడిన వారు




నిరుత్సాహానికి లోనుకాకుండా రాబోయే ఎన్నికల్లో మళ్లీ అదృష్టాన్ని ఎ రీ క్షి ం చ ం కో వా ల ని సూచించారు. రాబోయేది బీసీల రాజ్యమేనని స్పష్టం చేసిన అకుల హన్మండ్లు, ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధిలో ఇతర గ్రామాలతో పోటీ పడాలని, ప్రజాప్రతినిధులు చేసే మంచి పనుల ద్వారా బీసీ కులాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. 2028 నాటికి బీసీల రాజ్యం సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేసిన ఆయన, రాజకీయంగా ఎదగాలని ముందుకు వచ్చిన బీసీ బంధువులందరికీ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత రాజకీయ పదవులు సాధించాలని ఆకాంక్షిస్తూ, టి.ఆర్.పి. రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ ఎల్లప్పుడూ తమకు అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.

## బీర్ పూర్ జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**బీర్ పూర్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):**
జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారతప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను (జాతీయ గణిత దినోత్సవం) సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర అధ్యాపకురాలు రాణి ఆధ్వర్యంలో రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ.. అతి చిన్న వయసులోనే గణిత శాస్త్రంలో ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన




రామానుజన్ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. గణితంపై భయం వీడి, ఏకాగ్రతతో కృషి చేస్తే అద్భుతాలు సాధించవచ్చని సూచించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు గణిత అంశాలపై క్విజ్ మరియు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ లను సన్మానించిన మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడం రజిత

**జమ్మికుంట, డిసెంబర్22 ( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ లను, వార్డు సభ్యులను ఇల్లందకుంట కాంగ్రెస్ మహిళ మండల అధ్యక్షురాలు కోడం రజిత - శ్రీనివాస్ పూల మాలలు వేసి, శాలువతో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా గడ్డివానిపల్లి సర్పంచ్ గడ్డి శ్రీనివాస్ కి, భోగంపాడు సర్పంచ్ ఏలేటి నిర్మల - రఘుపతి రెడ్డి లను సన్మానించారు..అనంతరం పాలకమండలి తో కలిసి మొక్కలు నాటారు. మండల అధ్యక్షురాలు




కోడం రజిత మాట్లాడుతూ.. ప్రజలు ఎంత నమ్మకం తో గెలిపించారో అదే నమ్మకం తో గ్రామాల అభివృద్ధి కృషి చేయాలని సూచించారు.. గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కార మార్గంగా పని చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు అందేలా, అర్హులను గుర్తించి అందించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిధుల మంజూరు కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కేరళ హై స్కూల్లో జాతీయ గణిత దినోత్సవం




**కోరుట్ల డిసెంబర్ 22 ప్రజాజ్యోతి:**
కేరళ హై స్కూల్లో జాతీయ గణిత దినోత్సవం నేషనల్ మ్యాథమెటిక్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పాఠశాల ఆవరణలో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గణిత క్విజ్ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ సెలీన్ మాట్లాడుతూ, గణితం ప్రతి విద్యార్థి జీవితంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, రోజుకు కనీసం కొద్దిసేపైనా గణితాన్ని సాధన చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కేరళ హై స్కూల్ కారస్పాండెంట్ ఎం.ఎ. బారి, పాఠశాల చైర్మన్ ఎం.ఎ. హదీ, గణిత ఉపాధ్యాయులు గంగాధర్, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు నేహ మరియు సిద్రా పాల్గొని, క్విజ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## మోహన్ రావు పేట్ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన సరికెల్ల లతికా నరేష్




**కోరుట్లరూరల్,డిసెంబర్22,ప్రజాజ్యోతిప్రతినిధి:**
కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట్ గ్రామ సర్పంచ్ గా సరికెల్లా లతిక నరేష్,ఉప సర్పంచ్ గా జానా వెంకటేష్,వార్డు మెంబర్ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో రామకృష్ణ ,నాయకులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మయ్యపల్లి గ్రామ సర్పంచ్ గా పల్లపు సుమలత ప్రమాణ స్వీకారం

**కోరుట్ల రూరల్ , డిసెంబర్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కోరుట్ల మండలంలోని తిమ్మయ్య పల్లి గ్రామ సర్పంచ్ గా పల్లపు సుమలత అశోక్ , ఉప సర్పంచ్ గా బండారి నర నర్సవ్వ , వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు వారిని కలిసి అభినందనలు తెలియజేశారు.



## పెద్దపల్లి జిల్లాలో పులి సంచారం

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ హెచ్చరిక**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 22:పెద్దపల్లి జిల్లాలోని ఒడెల మండలం పరిసర ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. ఎన్టీపీసీ, మల్యాలపల్లి, కుందనపల్లి, రాయందండి, లింగాపూర్, పాములపల్లి, మేడిపల్లి, రామగుండం, అంతర్గాం, పాలకుర్తి, ధర్మారం, కమాన్‌పూర్, రామగిరి మండలాల గ్రామాల పరిసరాల్లో పులి సంచారం ఉన్నట్లు అటవీ శాఖ పేర్కొంది.పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ పరిధిలోని అటవీ ప్రాంతం నుండి బయలుదేరిన పులి వ్యవసాయ క్షేత్రాలు, గ్రామాల వైపు సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా గ్రామ శివార్లలోకి వెళ్లేటప్పుడు, పొలాల్లో పనులు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లకూడదని, ఉదయం 4 గంటల నుంచి 9 గంటల మధ్య గ్రామాల వెలుపలికి వెళ్లే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ శాఖ సూచించింది. అటవీ ప్రాంతాల్లోకి అవసరం లేకుండా వెళ్లవద్దని, పశువులను మేపేందుకు అడవిలోకి తీసుకెళ్లకూడదని హెచ్చరించారు. పులి కనిపించినా, దాని జాడలు కనిపించినా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.అదేవిధంగా గ్రామాల్లో అటవీ శాఖ సూచించిన భద్రతా చర్యలను పాటించాలని, చిన్నారులు, వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని అధికారులు సూచించారు. ప్రజలు భయాందోళనకు గురికాకుండా, సహకారం అందించాలని కోరారు.అత్యవసర పరిస్థితుల్లో అటవీ శాఖ అధికారులను సంప్రదించేందుకు7013367768,9014888677, 849479819 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.



## నట్టల నివారణ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

**చొప్పదండి, డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండలంలో గొర్రెల, మేకల నట్టల నివారణ కార్యక్రమాన్ని పెంపకం దారులు వినియోగించుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ శశికాంత్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23న చాకుంట, భూపాలపట్నం, 24న రుక్మాపూర్, 26న గుమ్లాపూర్ రేవెల్లి, 27న సాంబయ్య పల్లి ,కాట్నపల్లి, 29న ఆర్నకొండ రాగంపేట, 30న దేశాయిపేట, పెద్ద కురుమ పల్లి, 31వ తేదీన మంగళపల్లి లో కార్యక్రమం ఉంటుందని వివరించారు.

## జెసిఎం చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**చొప్పదండి ,డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి):**

జెసిఎం చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెసిఎం వ్యవస్థాపక అధ్యక్షులు పాస్టర్ హనూక్ దైవ సందేశం అందించారు. సర్వ మానవాళి రక్షణ కొరకై దేవుడే (ఏసుక్రీస్తు) భూమి మీదికి దిగివచ్చిన రోజే క్రిస్మస్ పండగ అని తెలిపారు. కడారి సుమలత ఆధ్వర్యంలో కొత్త బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాచర్ల అనిల్ కుమార్, కొత్తపెల్లి కుమార్, ఆశిష్, ధీరజ్, జీవన్, శామ్యూల్, రవి తదితరులు పాల్గొన్నారు.




# కొలువుదీరిన పల్లె పాలకవర్గాలు

- 19గ్రామాల్లో పాలకవర్గాల ప్రమాణస్వీకారం
- సర్పంచ్‌లకు పాలకవర్గ పగ్గాలు అప్పగించిన స్పెషల్ ఆఫీసర్లు
- గ్రామ అభివృద్ధికి తెరుచుకున్న పంచాయతీ తలుపులు
- తాండ్రియాల పంచాయతీ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**కథలాపూర్, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):**

'గ్రామ పంచాయతీ సర్పంచునైన/సభ్యుడినైన.అను నేను' అంటూ పల్లె పాలకవర్గాలు కొలువుదీరాయి. 22 నెలలుగా పంచాయతీ బాధ్యతలు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పాలన సాగింది. కథలాపూర్ మండలంలోని 19 గ్రామ పంచాయతీల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయాలను సంబంధిత పంచాయతీ కార్యదర్శులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అధికారిక ప్రమాణస్వీకారం అనంతరం సర్పంచ్‌లకు బాధ్యతలను స్పెషల్ ఆఫీసర్లు అప్పగించారు. పంచాయతీ పాలకవర్గాలు కొలువుదీరడంతో గ్రామపంచాయితీలు సందడిగా మారాయి. దీంతో గ్రామ అభివృద్ధికి పంచాయతీ తలుపులు తెరుచుకున్నాయని గ్రామాల్లో ప్రజల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తొలిరోజే పంచాయతీ పాలకవర్గ సమావేశాలు అభివృద్ధి పనులకు సంబంధించిన సమావేశాలపై తీర్మానాలు చేశారు. గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకంగా పనిచేస్తామంటూ గళమెత్తి వినిపించారు. తాండ్రియాల గ్రామ పంచాయతీ పాలకవర్గ ప్రమాణస్వీకారంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. పాలకవర్గం కలిసికట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాల ప్రమాణస్వీకారోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## నైతిక విలువలతో కూడిన విద్యతోనే వ్యక్తిగత అభివృద్ధి, సమాజాభివృద్ధి

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 22,ప్రజాజ్యోతి :**

జగిత్యాల పట్టణం లోని గీతావిద్యాలయం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వాణినగర్ జగిత్యాలలో పూర్వ విద్యార్థులుగా సంస్కారాలతో కూడిన చిన్నప్పటి విద్యాభ్యాసం పూర్తిచేసి, ఎంతో ఉన్నత చదువులు చదివి సమాజం గర్వించదగ్గ ఉత్తమ స్థానాలలో ఉంటూ సమాజ సేవ చేస్తున్న ఎందరో పూర్వ విద్యార్థులు మన గీతావిద్యాలయం పాఠశాలకు ప్రేరణగా నిలుస్తున్నారు అందులో భాగంగానే ఎన్. చంద్రశేఖర్ (పూర్వ విద్యార్థి) సీనియర్ ఆడిటర్ (అకౌంటెంట్ జనరల్ ఆఫీస్, హైదరాబాద్) వారి సహఉద్యోగులు రవికుమార్ (సీనియర్ ఆడిటర్ ) లక్ష్మణ్ కుమార్ (సీనియర్ ఎడిటర్) విద్యాలయ ప్రార్థన సమావేశంలో పాల్గొని విద్యార్థులతో అలనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు.మన విద్యాలయంలో కాలానికి అనుగుణమైన మార్పులతో ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన, విద్యతోపాటు విలువలు సదాచారము సర్వాంగీన వికాసం కొరకు చేస్తున్న ఈ యజ్ఞం తరతరాల వరకు కొనసాగాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో శ్రీజొన్నల విజయ్ కుమార్ (పూర్వవిద్యార్థి) స్కూల్ అసిస్టెంట్,గొల్లపల్లిశ్రీ మధుకర్ (పూర్వ విద్యార్థి)పాఠశాల కరస్పాండెంట్ ఎన్నమనేని అశోకరావు, జిల్లా కార్యదర్శిశ్రీ బండారి కమలాకర్ రావు ,పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు జిట్టవేణి అరుణ్ కుమార్పాఠశాల ప్రధానాచార్యులు మొగులోజు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మర్రిపల్లి సర్పంచ్‌గా ఇల్లందుల లాస్య ప్రమాణ స్వీకారం

**మర్రిపల్లి ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం: సర్పంచ్ ఇల్లందుల లాస్య హామీ**



**వేములవాడ, డిసెంబర్, 22: ప్రజాజ్యోతి.**

పాత పాలకవర్గ సభ్యులకు కొత్త పాలకవర్గం ఘనంగా సన్మానంవేములవాడ రూరల్ మండలంమర్రిపల్లి గ్రామ నూతన సర్పంచ్‌గా ఇల్లందుల లాస్య. సోమవారం అత్యంత వైభవంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ కటకం మల్లేశం హాజరై, నూతన సర్పంచ్ ఇల్లందుల లాస్య కు శుభాకాంక్షలు తెలిపారు. అధికారులసమక్షంలో సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించారు.

సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.మర్రిపల్లి గ్రామంలో వారు చేస్తున్న సేవలే ఈ స్థానంలో నిలబెట్టాయని కొనియాడారు. సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులు సమన్వయంతో పనిచేసిమర్రిపల్లి మండలంలోనే మొదటి గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలయ్య వార్డ్ మెంబర్స్., గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# రుక్మాపూర్ జడ్పీహెచ్ఎస్ లో గణిత శాస్త్ర దినోత్సవం

**చొప్పదండి, డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులు ప్రసంగిస్తూ శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 22న జాతీయస్థాయిలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలియజేశారు. శ్రీనివాస రామానుజన్ తమిళనాడులోని ఈ రోడ్ నందు 1887వ సంవత్సరంలో జన్మించారని తెలిపారు. చిన్నప్పటినుండే గణిత శాస్త్రంలోని అనేక సాధనలను కనిపెట్టారని, ఆయన కనిపెట్టిన సాధనలు ప్రపంచ ప్రఖ్యాతిగాంచినవని అన్నారు. అనారోగ్యంతో ఉన్నప్పటికీ గణిత శాస్త్ర పరిశోధనలో వెనుకంజ వేయలేదని, అనేక సాధనలను సాధించాడని పేర్కొన్నారు. రామానుజన్ జన్మదినాన్ని డిసెంబర్ 22న ప్రతి సంవత్సరం జరుపుకోవాలని, ఆయన అడుగుజాడల్లో నడవాలని రామానుజన్ లాగా పరిశోధనలు చేయుటకు



ప్రయత్నించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గట్టు శ్రీవాణి ,ఉపాధ్యాయులు సంగనభట్ల సురేందర్, మాధవరావు శారద, సముద్రాల అంజయ్య, సిఆర్పి సురేందర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కనగర్తి పాఠశాలకు లక్ష రూపాయల విరాళం



**కొనరావుపేట: డిసెంబర్.22(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం కనగర్తి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల అభివృద్ధిలో భాగంగా పాఠశాల తరగతి గదులకు పెయింటింగ్ వేయడం కొరకు కనగర్తి గ్రామం నుండి దాతలు వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. విరాళాలు ప్రకటించిన దాతల

వివరాలు ప్రధానోపాధ్యాయులు %వీ%. వినోద్ కుమార్ 5000, వృద్ధుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు నిజామాబాద్ మందా రాజిరెడ్డి 10000, అనుపాటి భూ%శీ%రెడ్డి 10000, ఉప సర్పంచ్ వంగపెల్లి శేఖర్ 10000, 1వ వార్డ్ మెంబర్ రావులపల్లి జ్యోతి 10000,8వ వార్డు మెంబర్ బేంద్రం శ్రీనివాస్ రెడ్డి10000, అండెం లింగారెడ్డి టీచర్ 5000,%చీ%. రేణుకా దేవి డీలర్ 3000,%జు%. గంగాభవాని రెడ్డి 5000, పుట్ట సంపూర్ణ %ూూూాాజ% చైర్మన్ 1000, యంగ్ పవర్ యూత్ 5000, మహాసేన మాదిగ యూత్ 5000, గ్రామ కార్యదర్శి కే. కవిత4000, పోగుల రవీందర్ రెడ్డి 1000, 10వ వార్డ్ మెంబర్ ఊరడి లావణ్య గంగరాజు6000, 6వ వార్డ్ మెంబర్ లింగంపల్లి ప్రసాద్2000,%దీ%. శోభ 1000, పులి రాజేష్ 1000, తడుక వసంత 3000,2వ వార్డ్ మెంబర్ బంగారు రవి 2000, మొకినెపల్లి శ్రీలత1000 , కదిరే మహిపాల్ రెడ్డి 2000ఈ విధంగా పాఠశాలకు విరాళాలు ఇచ్చినందుకు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామస్తులు ఉపాధ్యాయులు పలువురు వీరిని అభినందించారు

## చిన్న ముల్కనూర్ గ్రామ సర్పంచిగా సాంబారి భారతమ్మ- కొమురయ్య


**చిగురుమామిడి డిసెంబర్ 22( ప్రజా జ్యోతి ):** చిన్న ముల్కనూర్ గ్రామ సర్పంచిగా సాంబారి భారతమ్మ,కొమరయ్య ఉపసర్పంచిగా పైడిపల్లి వెంకటేష్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. వార్డ్ సభ్యులు కూడా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు నిధులతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలే పరిక్షించడమే లక్ష్యంగా



పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముప్పిడి జయప్రకాష్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి, మాజీ సర్పంచ్ వెంకట్ నరసింహారెడ్డి,మారెల్లి వీరేశం,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల బాబు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## గెలిచిన సర్పంచ్ అభ్యర్థిని సన్మానించిన ఓడిన అభ్యర్థులు

### రాచర్ల గొల్లపల్లి అభ్యర్థులను అభినందించిన గ్రామం



**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో స్థానిక గ్రామ సర్పంచ్ ఎన్నికలలో ఆరుగురు అభ్యర్థులు హెూరాహెూరీ గట్టి పోటీ ఇచ్చినప్పటికీ కేవలం 36 ఓట్లతో తేడాతో అభ్యర్థులు కేవలం ఎన్నికల సమయంలో పోటీలు మాత్రమే ప్రజాస్వామ్య స్ఫూర్తిని వ్యక్తపరచిన గొల్లపల్లి అభ్యర్థులను పలువురు అభినందించారు. ఓడిన అభ్యర్థులు గెలిచిన అభ్యర్థికి ప్రమాణస్వీకారం రోజున కొండ రమేష్ కు ఆత్మీయంగా సన్మానం చేసిన ఓడిన అభ్యర్థులు గుర్రాల రాజిరెడ్డి, మల్లారెడ్డి ,దేవయ్య ,సాయి ,దాసరి గణేష్ వీరందరూ ప్రజాస్వామ్యస్ఫూర్తిని నింపారని గ్రామస్తులు వీరిని అభినందించారు.

## కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి సన్మానం

**కొనరావుపేట: డిసెంబర్.22(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గానికి కౌండిన్య యూత్(గౌడ సంఘం)ఆధ్వర్యం లో శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలని సభ్యుల సంక్షేమం కోసమే ప్రజాప్రతినిధులు పారదర్శకంగా పనిచేయాలని సూచించారు అలాగే సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్ ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు యూత్ సభ్యులు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## కోదండరామస్వామి ఆలయ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**కోనరావుపేట: డిసెంబర్.22(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో వెలసిన శ్రీ కోదండరామస్వామి ఆలయానికి నూతన ఆలయ కమిటీని గ్రామ పెద్దలు, భక్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికొన్నారు ఈ సందర్భంగా ఆలయ శాశ్వత చైర్మన్గా చెన్నమనేని వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ గా తీగల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా దుంపటి నాగరాజ్ ఎన్నికయ్యారు.అలాగే కార్యదర్శులుగా ఊరటి మధుకర్, సైన్ల నాగరాజు, కోశాధికారులుగా వడ్లూరు లక్ష్మణ్, ఊరటి రాజేష్ లను ఎన్నుకున్నారు. సభ్యులుగా ఆలయ కమిటీకి చెందిన అన్ని కుల సంఘాల నాయకులు, అర్చకులు, సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చెన్నమనేని శ్రీ కుమార్ పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఆలయ అభివృద్ధి, పూజా కార్యక్రమాల నిర్వహణలో సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.శ్రీ కోదండరామస్వామి ఆలయ కమిటీ సభ్యులు, అన్ని కుల సంఘాల నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ కోదండరామస్వామి ఆశీస్సులతో ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.



## అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా చెక్కపల్లి నూతన సర్పంచ్ అడ్డిక లక్ష్మి

**వేములవాడ, డిసెంబర్, 22: ప్రజాజ్యోతి.** అందరినీ సమన్వయం చేసుకుంటూ, గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి నూతన సర్పంచ్ అడ్డిక లక్ష్మి అన్నారు. సోమవారం ఆమె గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారుల సమక్షంలో సర్పంచ్గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులను గ్రామస్తులు, పలువురు నాయకులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. తన గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# లోక్ అదాలత్ ద్వారా 4881కేసులు పరిష్కారం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22,(ప్రజా జ్యోతి):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, ఆదివారం నిర్వహించిన లోక్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 4881 కేసులు పరిష్కరించబడ్డాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 82 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -700, ఈ పెట్టి కేసులు -1669, డ్రంకెన్ అండ్ డ్రైవ్ మరియు, మోటార్ వెహికల్ చట్టం కేసులు-2291, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు 61 పరిష్కారం కాగా, సైబర్ కేసులు 159 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 82,65,306/- రూపాయలు బాధితులకు అందజేశాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు. అత్యధిక కేసులను పరిష్కరించిన విషయంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ 6వ స్థానంలో నిలవగా, ఎఫ్.ఐ.ఆర్ కేసుల్లో 4 స్థానం సాధించింది. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

# రఘునాథపల్లి గ్రామ సర్పంచ్ గా ఎడ్ల వెంకయ్య ప్రమాణ స్వీకారం



**జఫర్ ఘడ్, డిసెంబర్-22, (ప్రజాజ్యోతి):** జఫర్ ఘడ్ మండలం రఘునాథపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార ప్రక్రియ పూర్తయింది. గ్రామ సర్పంచ్గా ఎడ్ల వెంకయ్యను, ఉప సర్పంచ్గా మర్రి సుధీర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు .అలాగే గ్రామ పంచాయతీలోని రెండో వార్డు నుంచి పదో వార్డు వరకు వార్డు సభ్యులుగా రేణుక, మల్ల జ్యోతి, ఎడ్ల గణేష్, టేకుమట్ల రాము, తాటికాయల దివ్య, ఎడ్ల రామ్చంద్రు, సూత్రపు కంటి ఎల్లమ్మ, భోగం అరుణ, బొమ్మసాని రాజు, అన్నెపు సంతోష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. గ్రామస్తులు వారిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పర్యాటక బ్రోచర్ ఆవిష్కరణజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆకుల శర్మ పర్యాటక బ్రోచర్ ఆవిష్కరించరు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపర్యాటక ప్రదేశాల సమాచారంపై పోటీలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. పర్యాటకశాఖ 100 ప్రదేశాలను వీకెండ్ డెస్టినేషన్ చేయడానికి ప్రోత్సాహికుల నుండి పర్యాటక ప్రాంతాలను పర్యాటక శాఖ వెబ్సైట్లో అప్లోడ్ చేయడానికి ఈ పోటీలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను ప్రాచుర్యం కల్పించే విధంగా 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా మూడు ఫోటోలు, 60 సెకండ్ల వీడియో 100 పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జనవరి 5లోగా గూగుల్ ఫామ్ లో సమర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పర్యాటక అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్




**నర్సంపేట డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట 20,21వ తేదీలలో విశాఖపట్నంలో జరిగిన 34వ ఇంటర్నేషనల్ వాకర్స్ కన్వెన్షన్ లో వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది..డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ 2019వ సంవత్సరం నుండి నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా, వాకర్స్ ఇంటర్నేషనల్ లో బాధ్యుడిగా కొనసాగుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ గా, క్యాబినెట్ సెక్రటరీగా ఎన్నో ప్రజాయుత, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.. వారి యొక్క సేవలను గుర్తించిన వాకర్స్ ఇంటర్నేషనల్ వారు డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ని వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా ఎన్నుకోవడం జరిగింది..ఈ సందర్భంగా డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా ఎన్నిక కావడానికి కృషిచేసిన వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా,,రవిరాజు కి, వరంగల్ జిల్లా వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు దేశిని లక్ష్మీనారాయణ గౌడ్ కి, తడక కుమారస్వామి కి,ఎల్ల గౌడ్ కి,జంగా గోపాల్ రెడ్డిలి కి వాకర్స్ అసోసియేషన్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజులలో వాకర్స్ ఇంటర్నేషనల్ నుండి ఎన్నో ప్రజాయుత సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తానని, వాకర్స్ ఇంటర్నేషనల్ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు.

# నూతన సర్పంచులకు శుభాకాంక్షలు

## -తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ రాష్ట్ర కన్వీనర్ నాగన బోయిన శ్రీనివాస్ యాదవ్



**ఆత్మకూర్, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సర్పంచులుగా, ఉపసర్పంచులుగా, వార్డు సభ్యులుగా గెలుపొందిన అభ్యర్థులకు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ రాష్ట్ర కన్వీనర్ నాగనబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం గ్రామ పంచాయతీలలో నూతనంగా కొలువుదీరిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు భారత రాజ్యాంగ ఫలితంగా ప్రజలే పాలకులు, గ్రామ ప్రజల చేత గ్రామాల అభివృద్ధికి ప్రజాస్వామ్య పద్ధతిలో డాక్టర్ అంబేద్కర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు అనే ఆయుధం ద్వారా ఎన్నికైన పాలకులు సమాజ నిర్మాణం గ్రామాల అభివృద్ధికి ముడిపడి ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం అందరి నిస్వార్థంగా కృషి చేయాలని కోరారు. ఓటమి పాలైన అభ్యర్థులు నిరాశ పడకుండా ఓటమిని గుణపాఠం గా తీసుకొని, నిరాశ పడకుండా పాజిటివ్ గా తీసుకొని అందరూ కలిసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నన్ను నమ్మి ఓటేసిన ప్రతిఒక్కరికి నేను తోడుంటా

## వరదలొచ్చిన 24 గంటల్లోనే చర్యలు చేపట్టాం

### ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22,(ప్రజా జ్యోతి):**వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 47వ డివిజన్ ప్రాంతంలోని మోంథా తూఫాన్ బాదితులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి క్రుశి, నెస్లే మరియు బాస్కోనెట్ వారి సౌజన్యంతో రేషన్ పంపిని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రామానికి ముఖ్య అథిదిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరైయ్యారు ఈ సందర్బంగ వారు మాట్లాడుతు గతంలో ఎన్ని సార్లు వరదలోచ్చిన పట్టించుకునే నాధుడే లేకుండె గత ప్రభుత్వంలో నాయకులు వచ్చి చూసి వెల్లిపోవడమే తప్పా పైస సహాయం చేసినోడు లేకుండె కాని ఈ సారి వరదలోచ్చిన 24 గంటల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం పరిస్థితులను పరిశిలించడం జరిగింది. ఆ తర్వాతా నష్టపొయిన ప్రతి కుటుంబాని నెలకు సరిపడ రేషన్ ఇవ్వడం, కుటుంబానికి 15వేల రుపాయల చొప్పున పరీహారం ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఇవాలా కొన్ని కంపెనిలకు లెటర్ పెట్టి వాల్లతో మాట్లాడి ప్రత్యేక చోరవతో మీకు ఒక్కొక్కరికి పదిహేను వందల రూపాయల సరుకులు అందజెయ్యడం జరుగుతుంది.ఈ వరద నష్టం కట్టలు తెగిన చెరువుల వల్ల జరిగిందే తప్పా వేరె కాదు ఇకముందు ఇలాంటి నష్టం కూడా జరగకుండా చర్యలు చేపడుతున్నాం, నన్ను నమ్మి నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి నేను తోడుంటా అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్లు డివిజన్ ప్రెసిడేంట్లు, డివిజన్ ఇంచార్జులు,మహిళా నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# నాడు కారోబార్ నేడు గ్రామ సర్పంచ్



**రాయపర్తి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన పెద్దగొని నాగరాజు అతనితో పాటు గ్రామ వార్డు సభ్యులు ప్రమాణస్వీకారాన్ని సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు.సందర్భంగాఆయనమాట్లాడుతూ నాడు గ్రామ పంచాయితీ కారోబార్ గా విధులు నిర్వహి0చానని నేడు అదే గ్రామపంచాయతీకి పార్టీలకు అతీతంగా గ్రామస్తులు తనను ప్రజలు ఏకగ్రీవ సర్పంచుగా ఎన్నుకూన్నారని నేడు గ్రామ సర్పంచ్ గా పదవీ బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. గ్రామాభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషిచేసి. మురిపిరాల గ్రామాన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోని మరుపురాల గ్రామపంచాయతీ ఆదర్శవంతంగా నిర్వహించారు ..ప్రజలు తనకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దివాస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచార చేపట్టాలి

### జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబరు 22 (ప్రజా జ్యోతి)**: ప్రజా దివాస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి ఎస్పీ పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం 10 దరఖాస్తులను ఎస్పీ పరిశీలించి, సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి దరఖాస్తుపై సకాలంలో న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని పెంపొందించేలా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ



పేర్కొన్నారు.

# జత్రం తండా సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన గుగులోత్ స్వప్నవిజయ్

**రాయపర్తి, డిసెంబర్ 22 ప్రజా జ్యోతి**: వరంగల్ జిల్లా రాయపర్తిమండలంలోని జేతురాం తండ నూతన సర్పంచ్ గా సోమవారం గుగులో త్ స్వప్నవిజయ్ నాయక్ పదవి బాధ్యతలు చేపట్టారు. ముందుగా గ్రామ పంచాయితీ కార్యదర్శి రాకేష్ సర్పంచ్ స్వప్న,ఉప సర్పంచ్ రవి నాయక్,వార్డు సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్నవిజయ్ మాట్లాడుతూ గ్రామాభివృద్దె తన లక్ష్యం అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని చెప్పారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకువస్తే తాను శక్తి వంచన లేకుండా కృషి చేసి తీరుస్తానని ఆమె అన్నారు. అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుని వెళ్తానని విద్యుత్తు వైద్యం రహదారులు త్రాగునీరు పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తన నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేస్తానని ఆమె వాగ్దానం చేశారు.

# కిష్టాపురం గ్రామ ప్రజలకు సేవ చేసే అదృష్టం కలగడం నా పూర్వజన్మ సుకృతం

### నూతన గ్రామ సర్పంచ్ కొండం రంగారెడ్డి

**రాయపర్తి, డిసెంబర్ 22 ప్రజా జ్యోతి**: వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని కిష్టాపురం గ్రామ ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతం అని నూతన ఏకగ్రీవ గ్రామ సర్పంచ్ కొండం రంగారెడ్డి అన్నారు. సోమవారం కృష్ణాపురం గ్రామంలో గెలిచిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరికీ తాను రుణపడి ఉన్నానని పార్టీలకతీతంగా తనను ఏకగ్రీవంగా సర్పంచిగా ఎన్నుకోవడంతో పాటు పాలకవర్గాన్ని కూడా ఎన్నుకున్నందుకు తాను ఎల్లవేళలా రుణపడి ఉంటానని గ్రామాన్ని ఆదర్శవంతంగా



తీర్చిదిద్దుతానని ప్రజల సుఖాలలో పాలుపంచుకుంటానని జిల్లాలోనే కిష్టాపురం గ్రామాన్ని అభివృద్ధిలో మేటిగా నిలుపుతానని ఆయన అన్నారు.

# గ్రామ పంచాయితీలకు కొత్త సర్పంచులు వార్డు సభ్యులు

### కొలువు తీరిన వేళ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది

### ర్యాలీలు బాన సంచాలు సంబరాలు






**రాయపర్తి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి** : వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని గ్రామాల పంచాయతీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామపంచాయతీ పాలకవర్గాలకు ఎన్నికలను ఈ నెల 11న నిర్వహించారు కాగా మూడు విడతల్లో జిల్లాలో జరిగిన ఎన్నికల అనంతరం ఈనెల 20న జరగవలసిన ప్రమాణస్వీకారం ప్రభుత్వం నమస్తే నమస్తే 22 కు మార్చడం జరిగింది. కాగా సోమవారం మండలంలోని 40 గ్రామపంచాయతీలలో ప్రమాణస్వీకారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పండుగ కనిపించింది. నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యులు ప్రమాణస్వీకారాలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు సభ్యులు మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబమని గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాకే మంచి పేరు ప్రతిష్టలు



తీసుకువస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు వాటి సభ్యులు కార్యదర్శులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకరణ మహోత్సవ

### హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**లింగాల గణపురం, డిసెంబర్, 22 (ప్రజా జ్యోతి)**:. మండలంలోని నెల్లూట్ల గ్రామ సర్పంచిగా నర్సింగ రామకృష్ణ , బండ్లగూడెం గ్రామ సర్పంచ్ గా పో రెడ్డి సంతోషి, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సర్పంచులు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అవినీతి అక్రమాలకు దూరంగా నీతి నిజాయితీతో పని చేసినప్పుడే ప్రజల మన్ననలు పొందగలుగుతారని సూచించారు. గ్రామ అభివృద్ధి విషయంలో నూతన సర్పంచులకు తోడుగా ఎమ్మెల్యేగా నేను, ఎంపీ కడియం కావ్య తో పాటు ప్రభుత్వం ఉంటుందని గ్రామాలలో నూతన సర్పంచులు అభివృద్ధి పనులు చేయడానికి ఇది మంచి అవకాశం అని తెలిపారు. ఎన్నికల సమయంలో చెప్పినట్టుగా ప్రతీ గ్రామానికి అభివృద్ధి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కొత్త సర్పంచులు గ్రామ సమస్యలను గుర్తించి వాటిని ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేసి గ్రామంలో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని మనం చేసిన పనులే మనల్ని కాపాడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం ముందే కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధ్య గొడవ

**చెన్నారావుపేట డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి)**:చెన్నారావుపేట మండల కేంద్రంలో నూతన సర్పంచ్ ప్రమాణస్వీకారానికి ముందే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య గొడవ జరిగింది. సర్పంచ్ స్థానం బీఆర్ఎస్, ఉప సర్పంచ్ కాంగ్రెస్ కి దక్కగా, ప్రమాణస్వీకారానికి ముందే ఇరుపార్టీల నాయకులు ఒకరిపై మరొకరు దాడులకు దిగారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి సంబంధించిన పాటలు డీజేలో ఎందుకు వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకుడు వనపర్తి శోభన్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో బీఆర్ఎస్ నాయకులు పాటలు బంద్ చేశారు. అప్పటికే ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి కాంగ్రెస్ యువకుడు శోభన్, బీఆర్ఎస్ వార్డు సభ్యులు రమేష్ ఒకరిపై మరొకరు స్టేజ్ దగ్గర వేసిన కుర్చీలతో కొట్టుకోవడంతో గాయలయ్యాయి. ఉద్రిక్తతల నడుమ ఎంపీడీవో వెంకట శివానంద్, సర్పంచ్ కంది శ్వేతతో పాటు బీఆర్ఎస్ బలపరిచి గెలుపొందిన ఐదుగురి వార్డు సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. కాగా దాడి ఘటనలో తమ పార్టీ కార్యకర్త శోభన్ తలకు దెబ్బతగిలిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తమ వార్డు సభ్యులు రమేష్ కు గాయమైందని ప్రమాణస్వీకారం అనంతరం బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకుడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.



# ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గం కొలువు దీరింది

**ముస్తాబాద్, డిసెంబర్ 22( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డితో పాటు వార్డు సభ్యులు, పాలకవర్గం అధికారికంగా కొలువు దీరారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పారదర్శక పాలన అందిస్తామని నూతన పాలకవర్గం ప్రజలకు హామీ ఇచ్చింది.గ్రామంలోని మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, రోడ్ల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజల సహకారంతో ముస్తాబాద్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ



కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# గూడెం గ్రామంలో నూతన పాలకవర్గం ఘనంగా ప్రమాణ స్వీకారం

**ముస్తాబాద్, డిసెంబర్ 22( ప్రజా జ్యోతి):** గూడెం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌గా తాటి పెల్లి శంకర్ , ఉప సర్పంచ్‌గా భవిత (నవీన్ సతీమణి) సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని వార్డు సభ్యులు కూడా తమ పదవులకు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ తాటి పెల్లి శంకర్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.ఉప సర్పంచ్ భవిత మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో మహిళల



భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని, ప్రతి సమస్యను ప్రజలతో కలిసి పరిష్కరిస్తామని అన్నారు.వార్డు సభ్యులు కూడా గ్రామాభివృద్ధికి సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నూతన పాలకవర్గం పదవీ బాధ్యతలు స్వీకరించడంతో గూడెం గ్రామ ప్రజల్లో అభివృద్ధిపై కొత్త ఆశలు నెలకొన్నాయి.

# మంత్రి అడ్లూరి సమక్షంలో సర్పంచ్ సంగీత ప్రమాణ స్వీకారం

## ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తా

**ధర్మారం డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కొత్తూరు గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో ఐనాల ప్రవీణ్ కుమార్ నూతన సర్పంచ్ గా భూక్య సంగీతను, పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు.ఉప సర్పంచ్ సామల నాగభూషణంతో పాటు వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. మొదటగా ప్రత్యేక ఆహ్వానితులైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై నూతన పాలకవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు మాట్లాడుతూ...నన్ను సర్పంచ్ గా గెలిపించిన కొత్తూరు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.నన్ను వెన్నంటి ప్రోత్సహించి,ఆశీర్వదించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ...భూక్య సంగీత ఆంజనేయులును ఆశీర్వదించి గెలిపించిన కొత్తూరు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన ప్రతి హామీని



నెరవేరుస్తానని గ్రామస్థులకు మంత్రి అడ్లూరి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లావుడియా రూప్ల నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి,సీనియర్ నాయకులు ప్రదీప్ రెడ్డి,ధర్మారం తహశీల్దార్ దుర్శెటి శ్రీనివాస్, కొత్తూరు ప్రత్యేక అధికారి,ఎంపీడీవో ఐ.ప్రవీణ్ కుమార్,ఎంపీవో రమేష్, ఆర్ఐ వరలక్ష్మి,ఏపీవో రవి, సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై ప్రవీణ్ కుమార్,గ్రామ సెక్రటరీ మల్లేశం, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు, నాయకులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవులు లేకున్నా సేవాభావం చాటిన మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య

**వీణవంక, డిసెంబర్ 22, ( ప్రజాజ్యోతి ):** వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల పోచమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య మృతురాలి నివాసానికి చేరుకుని నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన ఆయన, తక్షణ సహాయంగా మృతురాలి భర్తకు రూ.2000 నగదు అందించారు.



పదవులు లేకున్నా ప్రజల పట్ల సేవాభావంతో ముందుండే నాయకుడిగా పోతుల నర్సయ్యను గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మధునయ్య, సీహెచ్ రాజయ్య, అంబాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాకా సేవలు చిరస్మరణీయం

## రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ



**గోదావరిఖని , డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):** మాజీ కేంద్ర మంత్రి,దివంగత జి.వెంకట స్వామి ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీ యమని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణశ్రీ అన్నారు.సోమవారం రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో కాకా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అరుణ శ్రీ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాక సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్,సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు,అసిస్టెంట్ కమిషనర్వెంకటేశ్వర్లు,ఎసిపిశ్రీహరి,ఆర్ఓఆంజనేయులు,అధికారులు,కార్పొరేషన్ అధికారులు,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దండి

## నూతన పాలకవర్గాలకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు

**తిమ్మాపూర్‌డిసెంబర్22(ప్రజాజ్యోతి):** పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీ నూతన పాలకవర్గాలకు కోరారు. సోమవారం తిమ్మాపూర్ మండలంలోని మహాత్మానగర్, తిమ్మాపూర్, నుస్తులాపూర్, పోరండ్ల, పోలంపల్లి, నర్సింగాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పంచాయతీల పాలనా పగ్గాలు చేపట్టిన కొత్త పాలకవర్గాలు ప్రజాసమస్యల పరిష్కారంపైన, గ్రామాల అభివృద్ధిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. చాలా గ్రామాల్లో విద్యార్థులు,యువకులు మత్తు పదార్థాలకు బానిసవుతున్నారని, చెడు వ్యసనాల బారినపడటం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. సమాజంలో రోజురోజుకు జరిలంగా మారుతున్న ఈ సమస్యపైన దృష్టి సారించిన వాటి నివారణకు గ్రామాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అవసరమైతే ఇలాంటి విషయాలపై పోలీసుల సహకారం తీసుకోవాలని ఆయన సూచించారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కలిసికట్టుగా అభివృద్ధికి పాటుపడాలన్నారు. పాలకవర్గ సభ్యులంతా గ్రామ పంచాయతీ విధులు, బాధ్యతలు గుర్తెరిగి మసలుకోవాలన్నారు. పంచాయతీ నిబంధనలు మేరకే పనులు చేయాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తూ ప్రజామోదం పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.మహాత్మానగర్ లొమహాత్మానగర్ సర్పంచ్ గా పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ గా కేతిరెడ్డి ఎల్లారెడ్డి, వార్డు సభ్యులుగా నేదునూరి గంగరాజం, అడిశర్ల కనుకమల్లు, మునిగంటి స్పందన, ఎడ్ల అర్చన, బోయినపల్లి వెంకటేశ్, కన్నం రజిత, పొన్నాల లాస్య,రాచపల్లి సరిత, గూడ కమలాకర్ ప్రమాణం చేశారు. మండల పంచాయతీ అధికారి వి.సురేందర్ వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల అభివృద్ధి అధికారి రాజీవ్ మల్హోత్ర, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ రెడ్డి, మహేష్,అట్ల అనిల్, రాచపల్లి ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.



# ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ సిలిండర్ల పంపిణీ

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 22 ( ప్రజాజ్యోతి ): ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా సిరిసిల్లకు 350 ఉచిత సిలిండర్లు మంజూరు కాగా ఈరోజు శ్రీ రాజరాజేశ్వర గ్యాస్ ఏజెన్సీ ద్వారా పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ లు హాజరై సిలిండర్ మరియు గ్యాస్ పొయ్యిలను పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నిరుపేద కుటుంబాలకు అందించే ఉజ్వల గ్యాస్ ను సద్వినియోగం చేసుకోవాలని కేకే మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిలిండర్ లేని ప్రతి నిరుపేద గ్యాస్ కనెక్షన్ పొందాలని దీనికిగాను ఇంతకుముందు గ్యాస్ కనెక్షన్ ఉండరాదని అలాగే రేషన్ కార్డు తప్పనిసరి కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో... గ్యాస్ ఏజెన్సీ డీలర్ భీమవరం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు



కాముని వనిత,కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య శివప్రసాద్, దుబాల వెంకటేశం, అన్నదాస్ భాను, గోనె ఎల్లప్ప, బొద్దుల శ్రీనివాస్ మరియు బిజెపి నాయకుడు అన్నల్దాస్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 4,411 కేసుల పరిష్కారం

**-సైబర్ నేరాల బాధితులకు రూ.53.24 లక్షల రిఫండ్**

**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 22: జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలో మొత్తం 4,411 కేసులు పరిష్కరించబడ్డాయని పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా తెలిపారు. ఈ మేరకు డిసెంబర్ 21న జరిగిన లోక్ అదాలత్ వివరాలను ఆయన వెల్లడించారు. కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైె అండర్ ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న కాంపౌండబుల్ ఐపీసీ కేసులు 386, ఎస్ఎల్ఎల్ కేసులు 16 పరిష్కారమయ్యాయని తెలిపారు. అదేవిధంగా ఇ-పెట్టీ కేసులు 2,971, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 1,038 పరిష్కరించడంతో మొత్తం కేసుల సంఖ్య 4,411కి చేరిందన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి రామగుండం కమిషనరేట్ పరిధిలో నమోదైన 54 కేసుల్లో బాధితులకు రూ.24,98,879, అలాగే సీసీపీఎస్ పోలీస్ స్టేషన్, రామగుండం పరిధిలోని 5 కేసుల్లో రూ.28,25,226 మొత్తాన్ని తిరిగి అందజేశామని చెప్పారు. మొత్తం 59 సైబర్ నేరాల కేసుల్లో రూ.53,24,105 బాధితులకు రిఫండ్ చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్‌కిషోర్ ఝా మాట్లాడుతూ, గత 15 రోజులుగా పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది కలిసి కక్షిదారులను వ్యక్తిగతంగా కలిసి 'రాజీ మార్గమే రాజమార్గం', లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం లభిస్తుందన్న విషయంపై అవగాహన కల్పించడంతో లక్ష్యానికి మించి కేసులు పరిష్కారమయ్యాయని అన్నారు. ఈ విజయానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. లోక్ అదాలత్‌ను విజయవంతం చేసిన అధికారులకు, కేసులను ప్రతిరోజూ మానిటర్ చేసిన సిబ్బందికి త్వరలో రివార్డులు అందజేస్తామని తెలిపారు. అలాగే కమిషనరేట్ పరిధిలో లోక్ అదాలత్ విజయానికి సహకరించిన రెండు జోన్ల ప్రధాన న్యాయమూర్తులకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శాంతిభద్రతల విధులతో పాటు కోర్టు డ్యూటీలను సమర్థవంతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందిని సీపీ ప్రత్యేకంగా అభినందించారు.

# గ్రామీణ పేదలకు ఉపాధిని దూరం చేసే బిజెపి కుట్రలను తిప్పికొట్టండి

**- ఏ ఐ ఎఫ్ బి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి**

**- ఆర్.వి.ప్రసాద్, ఏ ఐ ఎఫ్ బి, జాతీయ కమిటీ సభ్యులు**




కరీంనగర్ టౌన్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి ): గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఎంతోమంది పేదలకు ఉపాధి కల్పిస్తూ పేదరికం దూరం చేస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి గాంధీ పేరు తొలగించడం అంటే గ్రామీణ పేదలకు ఉపాధిని దూరం చేయడమే అని కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్యారడైజ్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన ధర్నా ఉద్దేశించి %సా×ఖీదీ% రాష్ట్ర కన్వీనర్ జోజి రెడ్డి,జాతీయ కమిటీ సభ్యులు కామ్రేడ్ ఆర్.వి.ప్రసాద్ మాట్లాడుతూ జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని యధావిధంగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో వలసలు , పేదరికం నిర్మూలించబడినాయి , అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో పేద ,మధ్యతరగతి ప్రజలకు ఉపాధి కి ఇబ్బంది లేకుండా సంవత్సరంలో వంద రోజులు పని కల్పించడం జరిగింది.ఇట్లాంటి పథకానికి నిధులు కేటాయించకుండా, పేరు మారుస్తూ నెమ్మదిగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని ఎత్తి వేసేందుకు బిజెపి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.కావున మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని కాపాడుట కొరకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో...ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ బి రాష్ట్ర నాయకులు గొల్లపల్లి రాజుగౌడ్, బి. రాములు యాదవ్,సత్యారావ్, అజిత్ సాగి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో కాకా వెంకటస్వామి వర్ధంతి

**సేవ, క్రమశిక్షణ, నైతికతకు ఆయన జీవితం ఆదర్శం**

**అదనపు డీసీపీ కె. శ్రీనివాస్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), డిసెంబర్ 22:రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో మాజీ కేంద్ర మంత్రి, ప్రముఖ దళిత నేత కాకా జి. వెంకటస్వామి వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్‌తో పాటు పోలీస్ అధికారులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం అదనపు డీసీపీ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ.. సేవ, క్రమశిక్షణ, నైతికతకు కాకా వెంకటస్వామి గారి జీవితం నిలువెత్తు నిదర్శనమని అన్నారు. సుదీర్ఘకాలం కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా సేవలందించిన ఆయన దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, శేఖర్, మల్లేశం, సూపరింటెండెంట్లు ఇంద్రసేన, సందీప్, సంధ్యతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఆహార భద్రతాధికారి అరవింద్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 22: పెద్దపల్లి జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకులు ఎఫ్ఎస్ఎస్ఏఐ (%ఖీూూ×%) లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆహార భద్రతాధికారి అరవింద్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఆదేశాల మేరకు ఈ మేళాను డిసెంబర్ 23 (మంగళవారం) ఉదయం 11 గంటల నుంచి పెద్దపల్లి ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయ సముదాయంలోని గది నెం.104లో నిర్వహించనున్నట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడం లేదా వాటిని రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. మేళాకు సంబంధించిన ఇతర వివరాలకు 96665 87569 నెంబర్‌లో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.ద

# వల్భాపూర్ రాజకీయాల్లో కీలక మలుపు కాంగ్రెస్‌లోకి బీజేపీ నాయకుల భారీ చేరిక



వీణవంక, డిసెంబర్ 22, ( ప్రజాజ్యోతి ):వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి గణనీయమైన బలం చేకూరింది. వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, యువ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజాహిత కార్యక్రమాలు, అభివృద్ధి లక్ష్యాలు, నాయకత్వంపై నమ్మకంతోనే తాము పార్టీలో చేరినట్లు చేరిన నాయకులు తెలిపారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గం వరకు కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు. వల్భాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఈ చేరికలు మైలురాయిగా నిలుస్తాయని స్థానిక నాయకులు పేర్కొన్నారు.

# వేములవాడ రూరల్ మండలం అర్బన్ మండలం సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలియజేచిన ప్రభుత్వ విప్



**వేములవాడ, డిసెంబర్, 22: ప్రజాజ్యోతి.**
వేములవాడ మండలం లోని వివిధ గ్రామంల సర్పంచ్లు గా గెలుపొందిననూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డ్ మెంబెర్స్ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. గెలుపొందిన వారు గ్రామాలఅభివృద్ధికి పాటుపడాలి గ్రామం అభివృద్ధి చెందాలి అంటే సర్పంచ్ ఒకరిదే బాధ్యత కాదు ఉపసర్పంచ్ వార్డ్మెంబెర్స్అందరి సమిష్టి బాధ్యత గా కృషి చేయవల్చి ఉంటుంది. అందరు ఐక్యమత్యం తోనే గ్రామం అభివృద్ధి చెందుతుంది. నేను నావంతు తోడుపాటు ఎల్లపుడు ఉంటుంది అని పేర్కొన్నారు.

# మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలి


**అదనపు కలెక్టర్ డి.వేణు**

**జి.వెంకట స్వామి (కాక) వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్-22:**
మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జి.వెంకట స్వామి (కాక) వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, మారు మూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు జి.వెంకట స్వామి (కాక) కేంద్ర మంత్రిగా, వివిధ పదవులు చేపట్టి, ప్రజలకు సేవ చేశారని, అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు. జి.వెంకట స్వామి అందించిన స్ఫూర్తితో మనందరం పని చేయాలని, విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. మన ప్రాంతంలోని పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించి, పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగాణ సమాజం పడే బాధలను అర్థం చేసుకున్నారని, ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు. కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా క్రీడల అధికారి సురేష్ , జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిట్టల ఎల్లయ్య పల్లె పాలకవర్గానికి బీసీ సంక్షేమ సంఘం సన్మానం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),,డిసెంబర్ 22:**
పెద్దపల్లి జిల్లా,ఓదెల మండలం,పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ పిట్టల రవికుమార్,ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్ మరియు వార్డు సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ కందుల అశోక్ పటేల్ నూతన పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించారు. ఆయన సర్పంచ్,ఉప సర్పంచ్ మరియు ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యులందరికీ పుష్పగుచ్ఛాలని అందజేసి,శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కందుల అశోక్ పటేల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నాంది పలికేలా పాలకవర్గం మొత్తం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం శుభపరిణామమని పేర్కొన్నారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు సమష్టిగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. నూతన పాలకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి, గ్రామంలో మౌలిక వసతులు,పారిశుద్ధ్యం,విద్య,ఆరోగ్యం వంటి రంగాలను మెరుగుపరచాలని కోరారు. నూతన సర్పంచ్ పిట్టల రవికుమార్ తమ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐఈఎల్‌టీఎస్ ఉచిత శిక్షణ దరఖాస్తుల గడువు జనవరి 11 వరకు పొడగింపు

**జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె. రంగారెడ్డి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి),, డిసెంబర్ 22:**
విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు అవసరమైన ఐఈఎల్‌టీఎస్ (%×జుూూ%) ఉచిత శిక్షణకు సంబంధించి దరఖాస్తుల గడువును జనవరి 11, 2026 వరకు పొడిగించినట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె. రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లపై అవగాహన కల్పించడంతో పాటు ఐఈఎల్‌టీఎస్ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణకు హాజరయ్యేందుకు ఆసక్తి ఉన్న ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలకు చెందిన డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు జనవరి 11, 2026 వరకు తెలంగాణ బీసీస్టడీసర్కిల్‌వెబ్‌సైట్%ఱ్ఱ్ఱ.ౌపఎపర్‌బఎుఎఱఅతీఎశ్రీవ.ఎ్తస్త్ర.స్త్ర శీజ.అఅ% ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళల్లో 040-24071178, 0878-2268686 నంబర్లను సంప్రదించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె. రంగారెడ్డి తెలిపారు.

# డ్రైనేజీ సమస్యకు తక్షణ పరిష్కారం

**ఇంచార్జి కమిషనర్ అరుణశ్రీకి, శానిటేషన్ సిబ్బందికి కాలనీ ప్రజల కృతజ్ఞతలు**

**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 22:**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ పీకే రామయ్య కాలనీలో బస్తీ దవాఖాన ముందు ఏర్పడిన డ్రైనేజీ జామ్ సమస్యకు మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది తక్షణమే స్పందించి పరిష్కారం చూపించారు. సోమవారం రోజున శానిటేషన్ సిబ్బంది సహకారంతో డ్రైనేజీని పూర్తిగా క్లియర్ చేయడంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ అరుణశ్రీకి, మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి పీకే రామయ్య కాలనీ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుడు మడిపెల్లి మల్లేష్ పేర్కొన్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు చూపిన చొరవ అభినందనీయమని ఆయన అన్నారు.




# గ్రామాభివృద్ధే లక్ష్యం

**- రత్నాపూర్ సర్పంచ్‌గా రెండోసారి**

**పల్లె ప్రతిమ పీవీరావు పదవి స్వీకరణ**

**రామగిరి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి) :**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సోమవారం నూతన సర్పంచ్‌గా ఎన్నికైన పల్లె ప్రతిమ పీవీరావు అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. స్పెషల్ ఆఫీసర్(ఏఎస్ఓ) ఎ.రమ్య ప్రమాణస్వీకారం చేయించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం పల్లె ప్రతిమ పీవీ రావు మాట్లాడుతూ, రత్నాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, అంతర్గత రహదారులు, విద్యుత్, వీధి దీపాలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, పేదల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. గ్రామస్తుల సహకారంతో పారదర్శక పాలన అందించి, ప్రతి సమస్యకు సమగ్ర పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా మహిళలు, రైతులు, యువత అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని అన్నారు. గ్రామ శుభ్రత, పచ్చదనం, ఆరోగ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. అదే విధంగా ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. వార్డు సభ్యులు మాట్లాడుతూ పల్లె ప్రతిమ పీవీ రావు నాయకత్వంలో రత్నాపూర్ గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి అందరూ ఐక్యంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాద్రపు ప్రవలిక-ప్రశాంత్, వార్డ్ సభ్యులు పబ్బ స్రవంతి-వెంకటేష్, కెక్కర్ల ఉష-అశోక్, జక్కుల పద్మ-చందన్ కుమార్, కలవేన రవి, కండె లక్ష్మి-గట్టయ్య, కండె సాహితి-పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మణితేజ, జుట్టు యశోద, బత్తుల రాజమణి-రమేష్, కార్యదర్శి గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, ప్రజాప్రతినిదులు, భారీగా గ్రామస్థులు పాల్గొన్నారు.



# గౌడ సంఘం వారిచే అగ్ని వీర్" ఆర్మీ జవాన్ "కు ఆత్మీయ సన్మానం



**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన అగ్ని వీర్ శిక్షణా పూర్తి చేసుకుని వచ్చిన పల్లె దినేష్ గౌడ్ తిమ్మాపూర్ గౌడ సంఘం సభ్యులు ఆత్మీయ సన్మానాన్ని గౌడ సంఘ భవనంలో లో నిర్వహించారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ గౌడ సామాజిక వర్గానికి కాక గ్రామానికి రాష్ట్రానికి దేశానికి పేరు తీసుకువచ్చే విధంగా క్రమశిక్షణతో ఉద్యోగ నిర్వహణ నిర్వహించాలని కోరారు .అనంతరం సభ్యులు సన్మానించి అభినందించారు .ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కొండ పరశురామ్ గౌడ్, కొండ నారాగౌడ్, గుండ్ల కిషన్ గౌడ్, కొండ శ్రీనివాస్ ,రమేష్ ,పల్లె శంకరయ్య, సుభాష్ గౌడ్ బుర్ర ఉపేందర్ గౌడ్ ,ధీరజ్ ,పల్లె శ్రీనివాస్ ,సంజీవ్, వెంకటేష్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ యోగా ఛాంపియన్‌షిప్‌లో కోట పబ్లిక్ స్కూల్ విద్యార్థుల సత్తా

**6-13 ఏళ్ల విభాగంలో ప్రథమ స్థానం 19 బంగారు, 12 వెండి పతకాలతో మెరిసిన చిన్నారులు.**

**అభినందించిన కోట పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి**



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి ):** నేషనల్ లెవెల్ యోగా ఛాంపియన్‌షిప్‌లో కోట పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను చాటుకున్నారు. బెల్లంపల్లి పట్టణంలోని త్రినేత్ర ఫంక్షన్ హాల్‌లో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి యోగా పోటీల్లో 6 నుంచి 13 సంవత్సరాల వయసు విభాగంలో కోట పబ్లిక్ స్కూల్ విద్యార్థినికి ప్రథమ స్థానం లభించింది. ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థులు మొత్తం 19 బంగారు, 12 వెండి పతకాలు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.బంగారు పతకాలు సాధించిన వారిలో సమీక్ష్ రెడ్డి, శ్రీ నిత్య, నిహాస్వీ, నితిక్ష, వర్ణిక రెడ్డి, శ్రీమాన్, సాత్విక్ రావు, శ్రీయాంష్ రెడ్డి, ఇంద్రదేవ్, శ్రీ హర్షిత్, తేజస్, జోయల్, రుద్రాక్ష తదితరులు ఉన్నారు. అలాగే వెండి పతకాలు సాధించిన వారిలో వేదాంశ్, అభిరామ్, అక్షర, శివతేజ, రితిక్, ప్రఖ్యాత్, శ్రీశాంత్, చైతన్యతో పాటు మరికొంతమంది విద్యార్థులు ఉన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సోమవారం కోట పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థుల అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోట పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి మాట్లాడుతూ, చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో యోగా పోటీల్లో విజయం సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు, యోగా వంటి కార్యక్రమాల్లోనూ రాణించేలా పాఠశాల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, విజేతలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, యోగా శిక్షకులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

# సిరిసేడు నూతన సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం



**జమ్మికుంట,డిసెంబర్22 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం సిరిసేడు లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు సోమవారం పంచాయతీ ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. ఇల్లందకుంట ఎంపీడీఓ రాజేశ్వరరావు హాజరై వారితో ప్రమాణ స్వీకారం చేపించారు. సర్పంచ్ రేనుకుంట్ల శ్యామల – కుమార్ మాట్లాడుతూ.. వార్డు సభ్యుల సహకారంతో గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, పాఠశాలలు,ఆరోగ్య సేవల మెరుగుదల కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకార అనంతరం గ్రామ పెద్దలు, నాయకులు నూతన ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగపూరి వంశీ, వార్డు సభ్యులు , గ్రామ అభివృద్ధి అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**వేములవాడ,డిసెంబర్ 22: ప్రజాజ్యోతి:** బోయినపల్లి మండలం లోని గుండన్నపల్లి గ్రామం లో సోమవారం నూతన సర్పంచ్ గా కొప్పుల లావణ్య -నగేష్, ఉపసర్పంచ్ చిలివేరి కిషన్, వార్డ్ మెంబర్స్ మాడుగుల కవిత, అమ్ముల జామున,బూర్ల సాహిత్య, దేవవ్వ మొండయ్య, చిర్రం గంగయ్య, బండి నరేష్, గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం పదవి ప్రమాణ స్వీకారం గ్రామ ప్రజల సమక్షంలో చేసినారు సర్పంచ్ ప్రమాణ స్వీకారం తరువాత మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో ఊరిని అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిర్రం ప్రసాద్ మరియు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 22:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన మౌనిక వారధి ద్వారా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న స్టోర్ కీపర్ ఉద్యోగం తనకు కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి కి చెందిన బండి దేవమ్మ గృహ జ్యోతి పథకం తమకు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవోకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గుంపుల సతీష్ తాను దివ్యాంగుడునని తనకు మూడు చక్రాల వాహనం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన డి. స్వప్న డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకోగా పిడి హౌజింగ్ రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# చీర్లవంచ సర్పంచ్ గా కొలుగురి కీరణ్మయి ప్రమాణ స్వీకారం



**వేములవాడ, డిసెంబర్, 22: ప్రజాజ్యోతి** :వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ ఆర్ ఆర్ అండ్ కాలనీ సర్పంచ్ గా కొలుగురి కీరణ్మయి ప్రమాణ స్వీకారం చేశారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో ప్రత్యేక అధికారి ఆమెతో పాటు ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఇ సందర్భంగా సర్పంచ్ కిరణ్మయి మాట్లాడుచు ఛీర్లవంచ గ్రామంను ఎమ్మెల్యే ఆది శ్రీనన్న ఆశీషులతో గ్రామఅభివృద్ధికి పాటుపడుతనని ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు సహకారంతో గ్రామము ను తీర్చి దిద్దుతాను అని చెప్పారు.